స్రవంతి నెం: 10లో ఇచ్చిన

"మీకేం, పెళ్ళయిన ఆరునెలలకే తండ్రయ్యారు. నేను రెండేళ్ళయినా తల్లి కాలేకపోతున్నాను" అన్నది భర్తతో రాజ్యం.

వాక్యం ఆధారంగా రాసిన కథలు

ఉత్తరం చదవగానే రాజ్యానికి తమ పెళ్ళినాటి అమ్మలక్కల మాటలు చెవుల్లో మారుమ్రోగాయి. పెళ్ళికొడుకు చదువుకొనే రోజుల్లో ఎవర్నో ప్రేమించేడట, అదికాస్త మోసం చేసేసరికి అసలు పెళ్ళే వద్దన్నాడట. తల్లి, తండ్రిపోరు పడలేక ఒప్పుకొన్నాడు చివరకి. రాజ్యంలో స్త్రీ సహజమైన ఈర్ష్య అసూయలు భగ్గుమన్నా క్రమంగా వాటిస్థానే ఆలోచనలు రూపు దిద్దుకొన్నాయి.

పెళ్ళిఅయినక్రొత్తలో భర్త ముభావంగా ఉన్నా అతనికి యాక్సిడెంట్ అయిన తరువాత మానసికంగా ఇద్దరూ దగ్గరయ్యారు. క్రమంగా ఒకరంటే ఒకరికి ఎనలేని అనురాగం ఏర్పడింది. మళ్ళీ ఇన్నాళ్ళకి భర్త ముఖంలో విచారాన్ని చూస్తోంది. దానికి కారణం ఈ ఉత్తరమేనని తెలుస్తూనేఉంది. ఎందుకోగాని భర్త అలా ఉంటే భరించలేకపోతుంది రాజ్యం. ఏదో ఒకటి చేసి అతను సంతోషంగా ఉండేట్టుచేయాలి

అంతవరకు వచ్చిన తరువాత ఆమె రమణమూర్తిని ఎందుకుతిరస్కరించిందో. పిల్లాడిని కని అనాధగా మళ్ళీపెళ్ళిచేసుకొని స్టేట్స్‌కి వెళ్ళిందట. అందుకే అంటారు స్త్రీ మనస్సు అగాధం అని, బాబు ఫొటో చూస్తుంటే వదిలి పెట్టబుద్ధి కావటం లేదు. ఉత్తరం రాసిన అతను మంచిపనే చేశాడు.

మరురోజు భర్తకాలేజికి వెళ్ళినతరువాత అనాథ శరణాలయంకి వెళ్ళింది రాజ్యం. అక్కడ పిల్లలందరిని చూసి బాబుని గుర్తుపట్టి అడిగింది ఇష్టమున పెంచుకోవటానికి, మొన్ననే రమణమూర్తి అనే అతను ఆ బాబు కావాలని వచ్చివెళ్ళాడని మరో వారం రోజుల్లో వచ్చి తీసుకెళతాడని చెప్పారు కాని రాజ్యం డబ్బు ఆశ చూపి బాబును కొనేసింది.

సాయంత్రం ఇంటికొచ్చిన రమణ ఇంట్లో ఉన్న బాబుని చూసి దిమ్మెరపోయాడు. ఇదెలా సాధ్యం బాబు ఇంటికెలా వచ్చాడు.

"నిన్న డాక్టరు దగ్గరకి వెళ్ళాను. ఈసారి మిమ్మల్నికూడా రమ్మన్నారు" లేఇసూ భర్తతో చెప్పింది రాజ్యం.

భార్య పిల్లలకోసం చేస్తున్న ప్రయత్నాలు గుర్తుకు వచ్చాయి. "అప్పుడే ఏంతొందర పిల్లలకోసం" ఎంత మామూలుగా అన్నా బాధ ధ్వనించిందా గొంతులో.

"అలాగే అంటారు మీకేం పెళ్ళయిన ఆరునెలలకే తండ్రిఅయ్యారు, నేను రెండేళ్ళు అయినా తల్లిని కాలేక పోతున్నాను" అన్నది భర్తతో రాజ్యం.

"నీ.. నీకెలా తెలుసు ఈ విషయం."

'మీకొచ్చిన ఉత్తరం'

నాలుగు రోజులుగా బాబు విషయం ఎలా చెప్పాలా అని మధనపడుతున్న తనకి సమస్యని ఇంత తేలిగ్గా పరిష్కరించిన భార్యతో తనకి జరిగిన యాక్సిడెంట్ ఫలితంగా సంతానం కలిగే యోగం లేదనే రహస్యాన్ని దాచి మభ్యపెట్టటం భావ్యం కాదనిపించింది రమణమూర్తికి. కాని బాబు విషయం ఆమె అంత తేలిగ్గా ఎలా తీసుకోగల్గింది. తనెంతో గొడవజరుగుతుంది అనుకొన్నాడు. అందుకే అంటారు స్త్రీ మనస్సు తెలుసుకోవడం కష్టమని.

—సుహాసిని

(విజయవాడ)

## దెబ్బకు దెబ్బ

ప్రఖ్యాత సినీనటుడు విమల్‌రాజన్.

ఉదయాన 8గంటల కల్లా మున్రాబై షూటింగ్‌కు బయలుదేరాడు. ఏరోజూ ఆ సమయంలో నిద్రలేవని రాజ్యం ఆ రోజు అతని కొరకే ఎదురు చూస్తూఉంది. నెమ్మదిగా ఎదురువచ్చి తన చేతిలోని కాగితాలు విమల్‌రాజన్ ముందుంచి "సంతకం చెయ్యండి" అంది.

త్వరత్వరగా ఆ కాగితాలు చదివిన విమల్ రాజన్‌కు కోపం, ఆశ్చర్యం కలిగింది. "సంతకం చెయ్యాలడి. మీరింత కాలం ఆ మాయలాడి హారికతో రహస్య వివాహం చేసుకుని కాపురం చేస్తూనన్ను వంచించారు. ఇకపై మీ ఆటలు సాగవు. ఈ డైవోర్స్ కాగితాల మీద సంతకం చేసే వరకూ మిమ్మల్ని కదలనివ్వను" గట్టిగా అంది రాజ్యం.

"ఏ కివాళేమైంది?" అరిచాడు విమల్ రాజన్. "మీకేం! పెళ్ళైన ఆరునెలలకే తండ్రయ్యారు. నేను రెండేళ్ళైనా తల్లి కాలేక పోతున్నాను." అన్నది రాజ్యం ఓరగా, పరిశీలనగా చూస్తూ. "దానికి నన్నేం చెయ్యమంటావ్? ఇదినీ దౌర్భాగ్యం. అదిహారిక అదృష్టం" అన్నాడు చులకనగా విమల్ రాజన్.

"నాకు పిల్లలు కలుగకపోవటానికి నాలో ఏమాత్రం లోపం లేదని లేడీ డాక్టర్ చెప్పింది. దాంతో అనుమానం వచ్చి ఏడాది క్రితం మీరు పరీక్ష చేయించుకున్న డాక్టర్ వద్దకు వెళ్తే అతను చెప్పాడు...ఆ లోపం మీలో ఉందని, ఆ విషయం నాతో చెప్పవద్దని మీరు అతన్ని ప్రాధేయపడ్డారనీ. కాని హారికకు పుట్టినబాబు మీ బాబు అని పత్రికలన్నీ బహిరంగంగా రాశాయి కాబట్టి, మీరిద్దరు ఇంకా విచ్చల విడిగా ప్రవర్తిస్తారనీ, నాపై జాలితో ఈ విషయం బయట పెట్టాడు డాక్టర్. మీకు నేను కావాలో అది కావాలో ఈ రోజే తేలాలి." అందిరుద్ధ కంఠంతో రాజ్యం.

"నన్ను క్షమించు రాజ్యం. నిన్నువిడనాడాలనే ఉద్దేశంనా కెపుడూలేదు" అన్నాడు మ్లానవదనంతో దోషిలా విమల్ రాజన్. రాజ్యం మనసు ఆనందంతో నిండిపోయింది. డైవోర్స్ కాగితాలను చింపి ముక్కలు చేసింది.

ఆ నాటి నుంచి మహానటి హారిక ఇంటికి విమల్ రాజన్ ఎపుడూ పోలేదు.

—వలపర్ల రాజారత్నంబాబు

[ఎడ్లపాడు]

### ఓ కథ రాయండి

ఈ క్రింద ఇచ్చిన వాక్యాన్ని కథలో ఎక్కడయినా ఉపయోగించి అచ్చులో అరపేజీ మించకుండా ఓ కథని రాసి వెంటనే పంపండి. ప్రచురణార్హమైన కథా రచయితలకి పాతిక రూపాయలు పారితోషికం పంపబడుతుంది.

"విడాకు లిచ్చినా మేం ఒకే ఇంట్లో ఉంటామండి" అన్నాడు సాగర్ లాయర్‌తో.